# చిట్టి చిట్టి మిరియాలు



పాలపర్తి ఇంద్రాణి



# ఇంకా గుర్తున్నాయే?

అమ్మ పాపని ఒళ్ళో కూచోబెట్టుకుని కబుర్లాడుతోంది.

పాపా, చిన్నప్పుడు ఫోర్క్‌ని చూసి ఏమన్నావో తెలుసా?

ఊహూ...

అమ్మా, ఫోర్క్‌కి గోళ్ళు పెరిగాయి.

కట్ చేస్తావా? అని అడిగావు!

అతల అడిగానా!

హ హ హ..

నవ్వింది పాప.

చిన్నప్పుడు అరటి పండు తెచ్చి

అమ్మా, బనానా తోకలు తీసి ఇవ్వు అన్నావు!

తోకలా? అంటే Tails?

Monkey tails?

హ హ హో

అవునురా!

తొక్క అనాలని చెబితే తోక అనేదానివి.

# అందుకేనా నగలు?

**త**న నగల పెట్టె బయటకు తీసింది అమ్మ.

ముత్యాల హారం.

తెల్లరాళ్ళ హారం.

పచ్చలు, కెంపులు కలిపిన హారం.

అచ్చంగా బంగారంతో చేసిన హారం.

వాటికి అమరే చెవి దిద్దులు.

సాదావి

తీగెలు, లతలు ఉన్న బంగారు గాజులు.

వాళ్ళ నాన్నగారు చేయించినవి.

మెట్టింటివాళ్ళు పెట్టినవి.

తను కొనుక్కున్నవి.

చాలా కాలం అయింది వాటి అతీ గతీ చూసి.

రోజూ సాదా గాజులే వేసుకుంటుంది.

సన్నటి గొలుసే పెట్టుకుంటుంది మెడలో.

ఇప్పుడు ఒక్కోటీ తీసి పెట్టుకు చూసుకుంటోంది అద్దంలో.

**పాలపర్తి ఇంద్రాణి**

# 5 డేస్ తర్వాత

**రా**త్రయ్యింది.

అమ్మ పాపని మంచం మీద పడుకోపెట్టి దుప్పటి కప్పింది.

లైట్లన్నీ ఆర్పేసింది.

నాన్న ఊరెళ్ళారు.

పాపకి అదే మొదటిసారి నాన్న లేకుండా.

అమ్మ పక్కన పడుకుని ఉన్నా

పాపకి ఏదో దిగులుగా ఉంది.

నిద్ర రావడం లేదు.

గదంతా చీకటిగా ఉంది.

కిటికీలోంచి ఏవో వెలుగు గీతలు గది కప్పు మీద వెలుగుతూ కదిలాయి.

పాపకి భయం వేసింది.

అమ్మా! ఏదో బూచి ఉంది పైన అంది.

ఎవరిదో కారు పోతోందిరా.

అదీ వెలుగు అంది అమ్మ.

బయట ఎవరో నడుస్తూన్న చప్పుడయ్యింది.

# అమ్మమ్మ ఉత్తరం

అమ్మా లడ్డూ పెత్తు అడిగింది పాప.

అమ్మ  డబ్బాలోంచి ఒక లడ్డూ  తీసి ఇచ్చింది.

లడ్డూ తీసుకుని పాప ఎగురుకుంటూ ఆడుకోడానికి వెళ్ళిపోయింది.

కొంచెంసేపు అయ్యాక మళ్ళీ వచ్చింది.

అమ్మా! ఇంకో లడ్డూ పెత్తు అంది.

ఇందాకేగా ఇచ్చాను.

ఇంక చాల్లే తల్లీ! అన్నది అమ్మ.

ఇంక ఒక్కటే పెత్తు. ప్లీజ్! ప్లీజ్! అడిగింది పాప.

సరే! మళ్ళీ అడక్కు! అంటూ ఇంకో లడ్డూ తీసి ఇచ్చింది అమ్మ.

ఆ లడ్డూ కూడా తినేసి మళ్ళీ వచ్చేసింది పాప.

అమ్మ ఇంక ఒక్కటే లడ్డూ పెత్తుతావా? ప్లీజ్? అంది.

ప్లీజ్ లేదు. గీజ్ లేదు.

కడుపులో నెప్పి వస్తుంది.

ఇంక చాలు.

మళ్ళీ అడిగావో! అన్నది అమ్మ కోపంగా.

# చార్జిం అయిపోయింది!

పాప ఆములు తినేసింది.

కప్పు నిన్పింది.

ఇంక దిద్దాయిలు పోవాలి.

అమ్మా అమ్మా అని పిలించింది.

కాస్త ఆగు నాన్నా.

సెల్‌లో చార్జింగ్ పూర్తిగా అయిపోయింది.

అమ్మ సెల్ ఫోన్ చార్జర్ కోసం తెగ వెతికేస్తోంది.

టేబుల్ మీద

టీవీ పక్కన

బెడ్‌రూంలో

ఎక్కడా లేదు.

పాప అమ్మ వెనకాలే తిరుగుతోంది.

అమ్మా అమ్మా

ఆగు తల్లీ! చార్జర్ కనిపించడం లేదు.

వంటింట్లో

# Good పాప Vs. Bad పాప

అమ్మ పాప అల్లరి తగ్గించి మంచి పిల్లలా చెయ్యడానికి
రకరకాల ఉపాయాలు ఆలోచించి చివరికి ఓ ఎత్తు వేసింది.
పాపని పిలిచి మనం ఓ నాటకం వేద్దాం. సరేనా? అంది.
నాటకం అంటే ఏంటో కూడా చెప్పింది.
అమ్మ అల్లరి పాప.
పాప మంచి పాప.
మొదట అమ్మ బాడ్ పాపలా అల్లరి చేసినట్టు యాక్షన్ చేస్తుంది.
అప్పుడేమో పాప అమ్మలా నటిస్తుంది.
తప్పమ్మా! అలా చెయ్యకూడదు అని చెబుతుంది.
తరువాత పాప గుడ్ పాపలా చేసి చూపిస్తుంది.
అప్పుడు అమ్మలా అమ్మే నటిస్తుంది.
మంచి పాపవమ్మా! అంటుంది.
మొదట షాపులో అల్లరి పాప ఎలా చేస్తుందో అమ్మ చేసి చూపించింది.
అటూ ఇటూ పరుగు తీస్తూ అది కావాలి! ఇది కావాలి!
అది కొను! ఇది కొను! అని హడావిడి చేసింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Chitti+Chitti+Miriyalu**

* * *